

పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య

కడప అర్బన్ : ఇంజినీరింగ్ విద్య చదవలేని పేద విద్యార్థులకు డిగ్రీ కళాశాలలో విద్యను అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుండారెడ్డి అన్నారు. శుక్రవారం అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో హరిత టూరిజం హోటల్ మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు. గ్రేటర్ రాయలసీమ లోని అనంతపురం, కర్నూల్, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యారు. రాష్ట్రాలోని పలు జిల్లాల నుంచి అధ్యక్షులు, కార్యదర్శులు, అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా పరిషత్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ వద్ద ప్రారంభమై కోటి రెడ్డి సర్కిల్ మీదుగా హరిత హోటల్ వద్దకు చేరుకుంది. అనంతరం డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలపై చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమనాజీ, ట్రెజరర్ వెంకట రెడ్డి, గౌరవ అధ్యక్షురాలు విజయభాస్కర్ రెడ్డి, అడ్వైసర్ లు సుబ్బా రెడ్డి, ద్వారకనాథ్‌రెడ్డి, పలువురు కళాశాల కరెస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు మరువలేనివి

- నగర మేయర్ కె.సురేష్ బాబు

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేదిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ఇప్పుడు దేశానికే ఆదర్శవంతంగా మారిందని నగర మేయర్ కె. సురేష్ బాబు ప్రశంసించారు. శుక్రవారం నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన నగర సచివాలయ వలంటీర్లకు సేవా పురస్కార ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ సక్రమంగా చేరుస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్ల సేవలను అభినందిస్తూ వారిని సత్కరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ప్రభుత్వ సేవలు అందించిన వారిని గుర్తించి మూడు సేవా విభాగాల ద్వారా వారిని అభినందించడంతో పాటు ప్రోత్సాహక నగదు బహుమతి, బ్యాడ్జీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందించి ఘనంగా సత్కరించడం ద్వారా వారిలో మరింత నూతనోత్సాహాన్ని నింపుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి వివక్ష లేకుండా పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న వాలంటీర్ల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. నగర పరిధిలో1452 మంది వాలంటీర్లను 'సేవా మిత్ర' పురస్కారంతో, 15 మంది వలంటీర్లను 'సేవా రత్న' పురస్కారంతో పాటు ఐదుగురిని 'సేవా వజ్ర' అవార్డులతో సత్కరించారు. జెసి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటోతేదీ తెల్లవారుజామునే తలుపు తట్టి పింఛన్ ఇస్తూ సేవలందిస్తున్న వాలంటీర్లకు అవ్వాతాతలు, ఇతర పథకాల లబ్ధిదారుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, ఆర్‌డిఒ ధర్మా చంద్రారెడ్డి, జడ్‌పిసిఇఒ సుధాకర్‌రెడ్డి, తహశీల్దార్ శివ రామిరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రమణ రెడ్డి, కెఎంసి మేనేజర్ హిదాయతుల్లా, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.



వాలంటీర్‌ను సన్మానిస్తున్న మేయర్ సురేష్‌బాబు

అనుమతుల్లేని ప్రయివేట్ క్లినిక్ సీజ్

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండల కేంద్రం లోని అంగడి వీధిలో ఎలాంటి ప్రభుత్వ సర్టిఫికెట్లు లేకుండా ఆర్‌ఎంపి వైద్యులు డాక్టర్ బి.వి.ఎస్. బాబు నడుపుతున్న ఆస్పత్రిని అడిషనల్ డిఎంహెచ్ఒ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు డాక్టర్ రాఘవేంద్ర తన టీమ్ సభ్యులతో కలసి సీజ్ చేశారు. ఆ ప్రాంతంలో నలుగురు ఆర్‌ఎంపి వైద్యులు కొద్ది కాలం నుంచి ప్రజలకు వైద్యం చేస్తూ వారే మందులు విక్రయించేవారు. వారి ఆస్పత్రి నిర్వహణకు సంబంధించిన ఎలాంటి సర్టిఫికెట్లు లేకపోవడంతో ఈ విషయం అడిషనల్ డిఎంహెచ్ఒ దృష్టికి వెళ్లింది. శుక్రవారం డాక్టర్ రాఘవేంద్ర తన టీమ్‌తో కలిసి తనిఖీ నిమిత్తం అంగడి వీధిలోకి వెళ్లారు. వారి రాకను గమనించిన ముగ్గురు వైద్యులు ఆస్పత్రి షట్టర్లు దించి పరారయ్యారు. ఒక ఆర్‌ఎంపి వైద్యులు బి.వి.ఎస్. బాబు క్లినిక్‌లోకి వెళ్లారు. అక్కడ ఉన్న మెడిసిన్ చూసి ఆశ్చర్యపోయారు. కార్పొరేట్ ధీటుగా మాత్రలు, ఇతర మందులు ఉన్నాయని తెలిపారు. కాగా 25 బాబు ఏళ్లుగా క్లినిక్ నడుపుతున్నట్లు తెలిసింది. టీమ్ సభ్యులు తనిఖీ చేసి సీజ్ చేశారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ అల్లోపతి వైద్యవిధాన్ని ప్రాక్టీస్ చేయకూడదని హెచ్చరించినా కొందరు యథే చ్ఛగా చేస్తున్నారని, ఇది చట్టా విరుద్ధమని హెచ్చరించారు. ఇలాంటి క్లినిక్‌లు ఎవరైనా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో లీగల్ ఎక్స్‌పర్ట్ కాలేశ్వర్, డిఇఎంఒ ప్రమీల, హెల్త్ ఎడ్యుకేటర్ కుమారి, సికెదిన్నె పిహెచ్ టీమ్ సూపర్‌వైజర్ మోహన్‌రెడ్డి, షణ్ముగం, సుకుమార్, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



క్లినిక్ సీజ్ చేస్తున్న టీమ్ సభ్యులు

దుబాయ్‌లో 'థ్యాంక్యూ సిఎం'

కడప : పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ముస్లిములకు అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలడడంతో గురువారం దుబాయ్‌లో ఎపి ఎన్‌ఆర్‌టి ఆధ్వర్యంలో 'థ్యాంక్యూ సిఎం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ భూ అబ్దుల్లా, కడప యువ జన విభాగ అధ్యక్షులు షేక్ ఉమైర్ పాల్గొన్నారు.

'ఆరోగ్యశ్రీ'పై అపోహలు నమ్మకండి

ప్రజాశక్తి - కడప

రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ వైద్యం ఎపిలో ఇక నుంచి కొనసాగదని ఆయా మీడియాలో వస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని జిల్లా వైసిపి వైద్య విభాగం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ సొహెల్ మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరికొన్ని గొప్ప మార్పులు చేసి అమలు చేస్తున్నారని చెప్పారు. జిల్లా వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్. ఐ. శివా నాయక్ మాట్లాడుతూ ప్రతి పక్షాలు నిందలు వేసినంత మాత్రనా ప్రజలు భయ పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ వైద్య విభాగం ఇంచార్జి డాక్టర్. అమీర్ భాష, జిల్లా వైద్య విభాగం నాయకులు డాక్టర్. పుత్తా సతీష్ రెడ్డి, జగన్ రాథోడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సొహెల్

పోలీస్‌స్టేషన్ ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని సిఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి అన్బురాజన్ ఆదేశాల మేరకు చలి వేంద్రం ఏర్పాటు చేసామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు, పాదాచారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ మల్లి కార్జున రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **కలసపాడు :** స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్‌పి ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం ఎస్‌ఐ నాగమురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలసపాడు: చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎస్‌ఐ

గర్భిణికి రక్తదానం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పట్టణంలోని వెంకటేశ్వర ఆస్పత్రిలో ఆకులనారాయణ పల్లెకు చెందిన నాగలక్ష్మి అనే గర్భిణికి ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి బంధుమిత్రులు రక్తం కోసం అభిలాష్ ను సంప్రదించగా అతను వెంటనే స్పందించి ఓ పాజిటివ్ రక్తదానం చేశారు. అడిగిన వెంటనే రక్తదానం చేసినందుకు పలువురు అభినందించారు. కార్యక్రమంలో నారాయణ, గుర్రపుడు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

చిన్నారులను అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని రామాయపల్లె ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక గ్రంథాలయంలో లైబ్రెరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి శిబిరం వల్ల విజ్ఞానం , సృజనత్మాకతను పెంపొందించవచ్చన్నారు. చిన్నారుల చేత పద్యాలు, పాటలు, దేశ భక్తి గేయాలు పాడించి, ప్రోత్సహించామన్నారు.

అధిక ఛార్జీలు అదుపు చేయాలని వినతి

కడప : ప్రయివేట్, కాంట్రాక్ట్ బస్సులలో వసూలు చేస్తున్న అధిక ఛార్జీలను అదుపు చేయాలని, అధిక వేగం నియంత్రించాలని కోరుతూ శుక్రవారం ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్‌కు ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారిని దృష్టిలో ఉంచుకొని ఈ దోపిడీ పర్వాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు సమీరా ఉన్నారు.

బాధితురాలికి 'చెరుకూరి' చేయూత

పోరుమామిళ్ల టౌన్ :మండలంలోని కవలకుంట్లలో నివసిస్తున్న కవలకుంట్ల మరియమ్మ 10 రోజుల కిందట ప్రమాద వశాత్తు గాయపడి కాలికి ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజవర్గ టిడిపి నాయకులు చెరుకూరి రవికుమార్ శుక్రవారం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, మండల మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నగరి భైరవ ప్రసాద్. టిడిపి సీనియర్ నాయకులు కలవకూరి చిన్న వెంకటసుబ్బయ్య, బిసి నాయకుల కోడూరు లక్ష్మీనారాయణ, కవలకుంట్ల స్వామి, డి సునీల్ కుమార్, పురం బాలకృష్ణ, ఎల్ ఐ సి సత్యం, అనిల్, ప్రసాద్, బాలు, నరసింహ, సురేంద్ర పాల్గొన్నారు.

సిబిఐ అధికారుల తీరు బాధాకరం

కడప : కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పట్ల సిబిఐ అధికారుల తీరు బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షులు కె.సురేష్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో గత నాలుగేళ్లుగా విచారణకు ఎంపీ అవినాష్ రెడ్డి సహకరిస్తున్నా వేధించడం శోచనీయం అన్నారు. దొంగను వెంబడించినట్లు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు వెంటాడటం ఏంటి? అని ప్రశ్నించారు. సమావేశం లో వైసిపి కార్పొరేటర్లు మల్లికార్జున, సూర్య నారాయణ ,నాయకులు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆపద్బాంధవ సేవారత్న పురస్కారం

బద్వేలు :కావలి పట్టణంలో శుక్రవారం ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం పురస్కరించుకొని సౌత్ ఇండియా రాష్ట్రాలలో వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్నటువంటి సంస్థలను, సభ్యులను ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదనరావు గుర్తించి వారిని శాలువాతో సన్మానించి ఆపద్బాంధవ సేవా రత్న పురస్కారం అందజేశారు. అందులో భాగంగా ఆపద్బాంధవ సేవా రత్న పురస్కారం అవార్డును లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులుకు అందజేశారు.

హోమియోపతి మందులు పంపిణీ

చింతకొమ్మదిన్నె : స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఇబ్రహీం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు స్థానిక హోమియోపతి వైద్యులు డాక్టర్ షాకీర్ హుస్సేన్ పిల్లలకు వడదెబ్బ తగలకుండా హోమియోపతి మందును పంపిణీ చేశారు, ఈ సందర్భంగా డాక్టర్ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఎండాకాలం వల్ల కలిగే నష్టాల గురించి వడదెబ్బ గురించి తెలుసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంపౌండర్ మురళీ మోహనరాజు, గ్రంథాలయ అధికారి ఇబ్రహీం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో కరెంటు కష్టాలు

కడప అర్బన్ : వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని, అందులో భాగంగా ఈ వేసవిలో పేద ప్రజలు కరెంటు కష్టాలు పడుతున్నారని టిడిపి కడప నియోజకవర్గ ఇన్చార్జి అమీర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేద ప్రజలు విద్యుత్ కోతలతో వేసవిలో అల్లాడుతుంటే సిఎంకు మాత్రం ఖరీదైన భవనాలలో ఏసీలు వేసుకుని జీవనాన్ని సాగిస్తున్నారిని విమర్శించారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సి.ఎస్. నాసర్ అలీ పాల్గొన్నారు.

ఓబిలి సలీమ్‌ను ఆదుకోవాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

ఓబిలి సలీమ్ అనే వ్యక్తి 2020 ఆగస్టు 27న లగేజీ బండిలో సరుకులు ఎత్తుకుంటు ఉండగా విద్యుదాఘాతానికి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిపోయాడని, అతన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిదే అన్నారు. శుక్రవారం ఆయన సిద్దవటం మండలం మలినేని పట్నంలో ఉంటున్న బాధితుడి స్వయంగా కలిసి పరామర్శించారు. అతని కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ సలీమ్‌కు ప్రమాదంలో నడుము, కాళ్లు స్పర్శలేకుండా పోయాయని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులో చికిత్స చేయించుకున్నారన్నారు. వైద్యం కోసం ఉన్న ఆస్తినంతా అమ్ముకున్నారని, ఇంకా రూ.15 లక్షలు అవసరమని ఎమ్మెల్యే, ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని మానవత్వంతో ఆదుకోవాలని కోరారు. బాధితుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారని చెప్పారు. కార్యక్రమంలో దూదేకుల హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షులు పగిడాల ఓబులేసు, ఇమామ్, బాబయ్య, రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి నజీర్, ట్రెజరర్ హుస్సేన్,నాయకులు షరీఫ్, గంగయ్య, మస్తాన్, అజమాతుల్లా, వీరయ్య పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో బొటానికల్ గార్డెన్స్ సమాచారం

కడప అర్బన్ : విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 20 ఎకరాల్లో ఉన్న బొటానికల్ గార్డెన్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకువస్తూ శుక్రవారం విసి చింతా సుధాకర్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్‌సైట్‌ను వైవీయూ ఐటి హబ్ సంచాలకులు ఆచార్య ఎం.వి. శంకర్ ఆధ్వర్యంలో రూపకల్పన చేశారన్నారు. ఈ వెబ్‌సైట్ 2008 నుంచి 2023 సంవత్సరం వరకు గార్డెన్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు.

అందరికీ ఆదర్శం సుందరయ్య జీవితం



ఘనంగా 'పుచ్చలపల్లి'38వ వర్ధంతి



కడప : సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు



సిద్ధవటం : సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి- కడప అర్బన్

మొదటి ప్రతిపక్ష నాయకులు సుందరయ్య జీవితం నిరాడంబరమని, అందరికీ ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ సిపిఎం కడప నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో 1952లో ఏర్పడిన మొదటి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకునిగా, మొట్టమొదటి కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర లెఫ్ట్ ఫ్రెండ్స్ ఏర్పాట్లు రూపశిల్పి, రాష్ట్రంలో దేశంలో పల్లెల జనంతో విడదీయరాని బంధం కలిగిన కమ్యూనిస్టు స్వాతంత్ర సమరయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. సుందరయ్య రాసిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం', 'ఆంధ్రప్రదేశ్ లో సమగ్ర నీటి పథకాలు' పుస్తకాలు నేటి పాలకులకు కూడా ఆచరణ యోగ్యంగా ఉన్నాయని తెలిపారు. సుందరయ్య స్ఫూర్తితో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి కార్పొరేట్లకు వరాలు కురిపిస్తున్న సామాన్యులపై పన్నుల భారాలు వేస్తున్న బిజెపి విధానాలను తిప్పి కొట్టాలని, 2024 ఎన్నికల్లో ఓడించడమే నిజమైన దేశభక్తి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షనేత, రాహుల్ గాంధీ పై పార్లమెంటు సభ్యత్వం అనర్హత వేటు వేసి దేశ రాజకీయాలలో క్రిమినల్ రాజకీయాలు మొదటగా మోడీ ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, చంద్రారెడ్డి, డి. ఎం.ఓబులేసు, పారుక్ హుస్సేన్, జమీల , మహబూబ్ తార, శ్రీనివాసులు రెడ్డి లక్ష్మీదేవి అంజలి వెంకటసుబ్బయ్య నారాయణరెడ్డి ఓబులయ్య రవణమ్మ వెంకటేశ్వర్లు శివమ్మ విజయ్ పవన్ అహ్మద్ శివ గోవిందు శంషాద్ రాజమణి కామేశ్వరమ్మ రవి సిద్దయ్య గంగరాజు ఆంజనేయులు రమణయ్య రాజు ఖాదర్ బాషా రమ కిరణ్ నాగరాజు దీప లోక్సత్తా నాయకులు దేవర కృష్ణ ప్రజానాట్యమండలి కళాకారుల బృందం బాల చెన్నయ్య చంద్రప్రసాద్ కుమారస్వామి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం బద్వేల్ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బద్వేల్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చాంద్‌బాషా మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు మార్పులు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్య చేసిన త్యాగాలు, ఆయన ఆచరించిన విలువలు బావితరాలు ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ప్రవీణ్ , సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు , సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు గిలక రాజు , రమణయ్య , అనంతమ్మ , నాయకులు నాగార్జున, నాయబ్, బాబయ్య, మునయ్య, సిపిఎం నాయకురాలు సలోమీ, గౌతమి, కైరున్, మస్తాన్‌బి పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సుందరయ్య ఆచరించిన సిద్ధాంతం, విలువలు నేటికీ ఆదర్శప్రాయమన్నారు. సమాజంలో రోజురోజుకూ చోటుచేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో సుందరయ్య చేసిన త్యాగాలు, ఆచరించిన విలువలరు భావితరాలకు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మార్పులు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సుందరయ్య చేసిన త్యాగాలు, ఆయన ఆచరించిన విలువలు బావితరాలు ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. గోపాలకృష్ణయ్య, మండల రైతు సంఘం నాయకులు శ్రీనివాసులురెడ్డి, చిన్న సిద్ధయ్య, రమణ, బాష, ఈశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని పిడుగుపల్లె పంచాయతీలోని అక్కిసిద్దుపల్లెలో ఉపాధి కూలీలతో కలిసి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు సగిలి గురయ్య, మండల సహాయ కార్యదర్శి రాజేంద్రబాబు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు గతంలో సమ్మర్ అలవెన్స్‌లు తొలగించడం వల్ల ఒకొక్కరూ రూ.80 వేలు నష్టపోతున్నారని చెప్పారు. నేటి ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచలేదని వాపోయారు. పాతపద్ధతిలో మస్టర్ వేయాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై ఈనెల 29న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నామని కూలీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి రాజేంద్రబాబు, భాస్కర్, నాని, కుమార్, గుర్రమ్మ విజయమ్మ, సరోజినమ్మ, ప్రమీల, ఆరోగ్యం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు **పోరుమామిళ్ల టౌన్ :** స్థానిక జిబి నగర్ కాలనీలోని సిపిఎం కార్యాయలంలో పుచ్చలపల్లి సుందరయ్య 138వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే రోజుల్లోనే కమ్యూనిజం పట్ల ఆకర్షితుల య్యారని చెప్పారు. పాఠశాల గోడలపై సుత్తి, కొడవలి బొమ్మలు వేసేవారన్నారు.

దళిత, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేవారన్నారు. కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ల మండల కమిటీ సభ్యులు షేక్. గౌసియాబేగం, లూర్థుమేరి, బీబీ, కుసులూరు రవి, కడుగు ప్రసాద్ సుందరయ్య, రత్నమయ్య, వెంకటలక్ష్మమ్మ, రంతున్నీ మున్నీ, మాబున్నీ, లక్షుమ్మ, చీరయ్య పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఒంటిమిట్ట మండల కేంద్రమైన బస్టాండ్ నుండి రామాలయం సర్కిల్ వరకు సుందరయ్య చిత్రపటంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నరసయ్య మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోని పేద రైతుల కోసం, కార్మికుల హక్కుల కోసం పోరాడి తన జీవితం త్యాగం చేశారని చెప్పారు. గొప్ప మనోభావాలు కలిగిన మహోన్నతమైన వ్యక్తిని, జీవితంలో అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడని కొనియాడారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి రాము, రాంప్రసాద్, శ్రీను, పెద్ద ఎత్తున సిపిఎం కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు **సిద్ధవటం (కడప అర్బన్) :** సుందరయ్య ఆశయాలను కొనసాగిద్దామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్ధవటం మండలంలో సుందరయ్య వర్ధంతి ఉపాధి హామీ కార్మికులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆశయాలు అనుగుణంగా వామపక్ష పార్టీలు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకుని వచ్చేలా కృషి చేశారని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం, వేతనాల కోసం నిరంతరం గ్రామీణ వ్యవసాయ కార్మికులు తో ఆందోళన, పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సురేష్ బాబు, సిఐటియు మండల నాయకులు పి.వెంకటపతి, వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు రమణ, సుబ్బయ్య, చంద్ర, ఓబులమ్మ, సుబ్బమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల మనిషి అని, ఆయన జీవితం నేటి యువతకు, ప్రజలకు ఆదర్శప్రాయమని సిపిఎం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీరణాల శివనారాయణ పేర్కొన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాత బస్టాండ్‌లోని ఆటోస్టాండ్ వద్ద సిపిఎం నాయకులు జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ సుందరయ్య చిత్రపటానికి పూమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శివనారాయణ మాట్లాడుతూ మన దేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు మేధోపరమైన స్వేచ్ఛ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా సామాజిక అసమానతలను తొలగించేందుకు విద్య దోహదపడాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, పట్టణం ఉపాధ్యక్షులు ప్రసాద్, సిపిఎం నాయకులు అబ్రహం, స్వామి, కమాల్ బాషా, పాములేటీ, శ్రీను, సుబ్రమణ్యం పాల్గొన్నారు. **మైలవరం :** బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి, ప్రజలమనిషి, ప్రజానాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని డివైఎఫ్ఐ కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం మైలవరం మండల కమిటీ అధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుందరయ్య జీవితం నేటి రాజకీయ నేతలకు, యువతకు ఆదర్శమన్నారు. సిపిఎం మైలవరం మండలం కార్యదర్శి కొండయ్య మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి పాటుపడి, సమాజమే తన కుటుంబమని పిల్లలు వద్దనుకున్న త్యాగమూర్తి సుందరయ్య అని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీను, సంజీవ రాయుడు, వెంకటేశ్వర్లు, దాసు, సుబ్రహ్మణ్యం, ముని, ప్రహల్లాద, శ్రీను, ధనుంజయ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : తన 22వ ఏటనే పేదల, వ్యవసాయ కార్మికుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం అనుసరణీయమని సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య రెడ్డి సామాజిక వర్గంలో జన్మించినప్పటికీ తన పేరులో ఉన్న కులసూచన ఇష్టం లేక సుందరయ్యగా మార్చుకున్నారని గుర్తు చేశారు. పిల్లలు పుడితే స్వార్థం పెరిగి పేదల సేవ చేయలేనని భార్య అంగీకారంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న మహానుభావుడని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ముంతాజ్, నాయకులు సర్వేశ్వరి, బాలసుబ్బయ్య, ఓబులేస్, సిఐటియు నాయకులు విజయకుమార్, సాల్మన్, చెన్నారెడ్డి, రాఘవ, మహిళాసంఘం నాయకులు వెంకటసుబ్బమ్మ, రాములమ్మ, లక్ష్మీదేవి, గుర్రమ్మ పాల్గొన్నారు.

చాపాడు : మైదుకూరులోని సుందరయ్య నగర్‌లో దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తొట్టతొలి ప్రతిపక్షనేత నేత, కమ్యూనిస్టు, బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం మైదుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యదర్శి షరీఫ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఇమామ్, లక్ష్మీదేవి, పోలయ్య, బీబీ, మున్ని, కళావతి, హుస్సేన్‌బీ పాల్గొన్నారు.







చాపాడు, బద్వేల్, జమ్మలమడుగులలో పుచ్చపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కూలీలు







చింతకొమ్మదిన్నె, పోరుమామిళ్ల, కలసపాడు ప్రాంతాల్లో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, వ్యవసాయ, రైతు సంఘం నాయకులు



కుక్కల దాడిలో గాయపడిన ఫాతిమా, అబ్బుల్ ఖయ్యూం

కుక్కల స్వైర విహారం.. పలువురికి గాయాలు

ప్రజాశక్తి - దువ్వూరు

స్థానిక దర్గా వీధిలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. శుక్రవారం ఉదయం ఆరుబయట ఉన్న అబ్బుల్ ఖయ్యూం, ఫాతిమాపై కుక్కలు ఎగబడి కరిచాయి. అబ్బుల్ ఖయ్యూం ఇంటి వద్ద సొంత పనులు చేసుకుంటుండగా ఒకసారిగా మీద పడి కరిచాయి. స్థానికంగా ఉన్న ఫాతిమా పాల కోసం పాల కేంద్రానికి వెళుతుండగా ఆమెపై కుక్కలు దాడి చేసి, గాయపరిచాయి. స్థానికులు తోలడంతో అవి పారిపోయాయి. ఇదివరకే పంచాయతీ అధికారులు కుక్కలు, కోతులను పట్టి వేరే చోట వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరోసారి కుక్కలు, కోతులను నుండి తమ ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

జానెడు స్థలం ఇవ్వని చంద్రబాబు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు జానెడు స్థలం కూడా ఇవ్వలేదని, అలాంటి వ్యక్తి నేడు తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఇస్తున్న స్థలంపై అర్థం పర్థం లేకుండా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మండి పడ్డారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం పార్టీ పిలుపు మేరకు చంద్రబాబు వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ ఒక సెంటు స్థలం శవాన్ని పూడ్చడానికి కూడా పనికిరాదని చంద్రబాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో చంద్రబాబు ఎన్నికల ముందు టిడ్కో ఇళ్ల పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేశారన్నారు. ప్రభుత్వ భూముల్లో కాకుండా ప్రైవేట్ భూముల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టారని, దీంతో భూమి యజమానులు కోర్టుకు వెళ్లారన్నారు. ఆ ఇళ్ల నిర్మాణాలు మీద ఎలాంటి ఆసక్తి చూపలేదని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు పెద్దమనిషిలా ప్రవర్తించాలని రాచమల్లు హితవు పలికారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, జిల్లా ప్రచార కన్వీనర్ కల్లూరి నాగేంద్రారెడ్డి, శివచంద్రారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

తాడేపల్లి క్యాంపు కార్యాలయం వరకూ పాదయాత్ర

ప్రజాశక్తి - ఖాజీపేట



నాగేశ్వరరావుకు స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, వెంగళాయపాలెం గ్రామానికి చెందిన ఎస్‌సి సెల్ విభాగం మండల అధ్యక్షుడు దేవరకొండ నాగేశ్వరరావు ఇడుపులపాయ నుంచి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర శుక్రవారం ఖాజీపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా రావులపల్లె ఎంపిటిసి సభ్యులు కనపర్తి సుబ్బారెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు. గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామంలో ఓంకార్ సెంటర్‌లో 20 అడుగుల దిమ్మెపై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో పాదయాత్ర, విగ్రహ ఏర్పాటు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు.

టిడిపిలో చేరనున్న సింగారెడ్డి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి చెందిన మాజీ దేవస్థానం చైర్మన్ సింగారెడ్డి జయచంద్రరెడ్డి తన అనుచరులతో ఈపుల 21న టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. ఇటీవల వైసిపికి జయచంద్రరెడ్డి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రరెడ్డి, కడప పార్లమెంటు అధ్యక్షుడు లింగారెడ్డి సమక్షంలో ఆయన తన అనుచరులతో టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు.

అధ్యాపక కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలో రాంప్రసాద్ 30ఏళ్లుగా సంస్కృత అధ్యాపకునిగా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు కడప జిల్లా సంస్కృత అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. స్థానిక కుమ్మరకొట్టాలు వీధిలో నివాసం ఉంటున్న రాంప్రసాద్ కుటుంబానికి రూ.35వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో కడప జిల్లా సంస్కృత అధ్యాపక సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, రమణ, జగన్, లోకేష్, పవన్ పాల్గొన్నారు.

యోగాతో ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతతోపాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్) ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, యోగ ఉపాధ్యాయుడు రామలింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అహెూబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగ కార్యక్రమాలకు వారు హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగుతాయన్నారు. శరీర దారుఢ్యం, చక్కటి జ్ఞానం కూడా లభిస్తుందని వివరించారు. యోగా కార్యక్రమం జూన్ 3వ తేదీ వరకు ఉచితంగా నిర్వహిస్తామన్నారు.

వ్యర్థాలను డ్రెయినేజీలో వేయరాదు

పులివెందుల రూరల్ : పులివెందుల పురపాలకలోని ప్రజలు ఎలాంటి వ్యర్థాలను డ్రెయినేజీలో వేయరాదని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ సూచించారు. శుక్రవారం మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి ఆచప క్రిష్టియన్ లైన్, బలిజ సంఘం వీధి వంటి ప్రాంతాల్లో జరుగుతున్న భూగర్భ డ్రయినేజీ పైప్‌లైన్ శుభ్రం చేయు పనులను పరిశీలించారు.

కోతలు.. మోతలేనా : భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : వైసిపి ప్రభుత్వంలో కరెంటు కోతలు.. చార్జీల మోతలేనా అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ థర్మల్ పవర్ స్టేషన్లలో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదన్నారు. సోలార్ విండ్ పవర్‌లను పూర్తిగా పడకేశారు. ప్లాంట్లు బ్రేక్ డౌన్‌కి కారణాలు అనేకం ఉన్నాయన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శీను, మైనార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ, పాపిరెడ్డి, సుబ్బరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, గిరి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్‌డిఎ పీడీ రామూనాయక్ కోరారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ మేరకు శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సమాఖ్య, సిసి, విఒఎ, డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రుణాలతో పాడి, పశువుల పరిశ్రమలు పెట్టుకుని సుస్థిరమైన జీవనోపాధి ఉండేలా సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా కో-ఆర్డినేటర్ ధనుంజయ్, శ్రీనిధి మేనేజర్ జితేంద్ర, తెలుగు ఎపిఎం ఇబ్రహీం, సిసిలు పాల్గొన్నారు.


సమయపాలనలేని 'పల్లెవెలుగు'

ప్రజాశక్తి - ఖాజీపేట



ఎపిఎస్‌ఆర్‌టిసి రవాణా రంగంలోనే అతిపెద్ద సంస్థ. ప్రయాణికుల సంక్షేమమే సంస్థ ధ్యేయం అంటూ ఆ సంస్థ పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. అయినా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఆర్‌టిసి సేవలు ప్రయాణికులకు దూరమవుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఆటోల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రయాణికుల అవసరాల మేరకు ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్సులు తక్కువ.. ప్రయాణికులు ఎక్కువగా అన్న చందంగా మారింది. కడప -ప్రొద్దుటూరు, ప్రొద్దుటూరు - కడప మార్గాల్లో తిరిగే పల్లెవెలుగు బస్సులు ప్రయాణికుల అవసరాలకు సరిపడినన్ని లేవనే ఆరోపణలున్నాయి. సాయంత్రం సమయాల్లో బస్సులు చాలా తక్కువగా ఉంటున్నాయని, పనులు ముగించుకుని గమ్యస్థానాలకు చేరుకోవాలంటే బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తున్నా పల్లెవెలుగు బస్సులు రావడంలేదని, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు మాత్రమే ఒకటి అర వస్తుంటాయని వాపోతున్నారు. ఆర్‌టిసి అద్దె బస్సులు సమయపాలన పాటించడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా ఒక బస్సు వెంబడి రెండు మూడు బస్సులు వస్తూంటాయంటున్నారు. సాయంత్రం ఆరు తర్వాత ఆర్‌టిసి, పల్లె వెలుగు బస్సులు అసలు కనిపించవని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణికుల అవసరాలకు తగిన విధంగా బస్సు సర్వీసులు పెంచి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఆర్‌టిసి సంస్థ చైర్మన్ దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని మొర్రాయపల్లె గ్రామ పరిధిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతగల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందుతున్నాయన్నారు. పథకాల అమలుకు అర్హతే ప్రామాణికంగా తీసుకున్నామన్నారు. సోమాపురం సచివాలయం పరిధిలో రూ.12 కోట్ల సంక్షేమం, అభివృద్ధి ఈ నాలుగేళ్లలో చేపట్టామన్నారు. గత టిడిపి హయాంలో సాగు నీటి కోసం పోరాటాలు చేయాల్సి వచ్చేదన్నారు. గ్రామంలో శ్మశాన వాటిక రహదారి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. సర్పంచు శ్రీనువాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పిల్లలకు క్రికెట్ సామగ్రి పంపిణీ చేసి, వారితో ఆయన సరదాగా కొంత సేపు బ్యాట్ ఆడారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్షుమయ్య , వైస్‌ఎంపిపి శుభకరణమ్మ, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ సుభాని, ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ, మండలస్థాయి అధికారులు మ్యాగీ, ఈశ్వరయ్య, రాధాకృష్ణవేణి, పద్మారాణి, భరత్‌కుమార్‌రెడ్డి, మహబూబ్ బాషా, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామాంజనేయులరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, పివి రమణారెడ్డి, జయసుబ్బారెడ్డి, హాజరత్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, బాలయ్య, వెంకటసుబ్బారెడ్డి, ప్రసాద్, రమణయ్య, పాల్గొన్నారు.

నేడు టిఒ పల్లెలో..

మండలలోని తప్పెట ఓబాయపల్లె గ్రామంలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి టి.లక్షుమయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి తేవాలన్నారు.



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బూత్‌స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రొద్దుటూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేరువ సూర్య వంశీ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ జోడో.. బూత్ జోడో అసెంబ్లీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎస్‌ఎండి నజీర్ హాజరయ్యారు. ముందుగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యూత్ జోడో.. బూత్ జోడో ఆవశ్యకత, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సమీక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిలానిబాషా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మౌలాలి, ఫజల్ రెహమాన్, గౌస్, ఖలందర్, ప్రదీప్, పండిట్ విజయ్, లేబర్‌సెల్ ఎల్లయ్య, ఎస్‌సి సెల్ భాస్కర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యుత్ సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల కారణంగా మండల వ్యాప్తంగా శనివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జమ్మలమడుగు ఎడిఇ శేషగిరిబాబు, ఎఇ శ్రీనివాసవర్మ తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించవలసిందిగా వారు కోరారు.

కాడెద్దులు కానరాకపాయే.. యంత్రాల సేద్యం బరువైపాయే

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



యంత్ర సాయంతో పొలం దున్నుతున్న రైతు

కాలగమనంలో కాడేద్దులు కనుమరుగై పోయే.. యంత్రాల సేద్యం బరువైపోయే అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పూర్వం ఎడ్లతో ఎంచక్కా వ్యవసాయ పనులు చేసేవారు. గ్రామీణులను కను విందు చేసే కనుమ పండుగ రోజు రైతులు ఎద్దులను సిలేమార్లు, గజ్జలు, చేంతాళ్లు, బొడ్డార్లుపై చిలుకలు ముఖానికి అద్దాలపట్టితో అలంకరిస్తారు. కనుమ పండుగ నాడు కను విందుగా అలంకరిస్తారు. ఇందుకోసం రైతులు పోటీ పడేవారు. ప్రస్తుత రోజుల్లో గ్రామాల్లో ఆ శోభ కనిపించడంలేదు. సంక్రాంతి పండుగ వస్తుందంటే ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో గంగిరెద్దులు దర్శనమిచ్చేవి. కాలక్రమేణా సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో నాటి గంగిరెద్దులాటల పట్ల ప్రజలు ఎక్కువ మంది మక్కువ చూపలేకున్నారు. రైతులు పల్లె ప్రాంతాల్లో తెల్లవారుజామున కోడి కూచినప్పుడు లేచి ముఖం మీద నీళ్లు చల్లుకొని ఎడ్ల కాండ్లతో పొలానికి బయలుదేరేవారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడం, ఇందన యంత్రాలు రావడంతో రైతులు వాటిపై ఎక్కువ మక్కువ చూపారు. దీంతో కాలక్రమేణా గ్రామాల్లో ఎడ్లు, వాటికి సంబంధించిన బండి, మడక, నాగలి వంటి పరికరాలు కూడా అంత రించిపోయాయి. గతంలో గ్రామాల్లో ఇంటికి ఒక కాడి ఎద్దులు కచ్చితంగా ఉండేవి. ఈ యంత్రాలు రావడంతో ఒక గ్రామానికి ఒక కాడి తప్ప ఎక్కువ కనిపిం చకుండా పోయాయి. పంటల పండగ పోవడం ఒక ఎత్తయితే కూలీలు దొరకడం ఇంకా బరువై పోయింది. రైతులు యంత్రాలను నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారు. ఎద్దుల మీద మక్కువ ఉండే రైతులు వాటిపై మక్కువ ఉండడంతో అలానే పోషిస్తున్నారు. పాతకాలం రోజుల్లో గ్రామాల్లో ప్రతి ఇంటిలో ఘాటిపట్ట ఉండేది. వ్యవసాయ పనుల్లో కుటుంబమంతా పాలు పంచుకునేవారు. వ్యవసాయంలోకి యం త్రాలు రావడంతో రైతులు కూడా వాటిపై మక్కువ చూపారు. వాటితోనే ఎక్కువ శాతం వ్య సాయం చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయం అమృతం లాంటిది

ప్రజాశక్తి - పులివెందుల రూరల్



పంచగవ్వ తయారీని వివరిస్తున్న శిక్షకుడు

ప్రకీతి వ్యవసాయంలో పంచగవ్య మొక్కలకు అమృతంలాంటిదని మాస్టర్ ట్రైనర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఇ కొత్తపల్లి గ్రామ పంచాయితీలో శుక్రవారం అక్కడి రైతులకు సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల అనే మహిళారైతు అరటి పొలానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంచగవ్య తయారీ చేశారు. ఐదు కిలోల పేడ ఒక కుండలో వేసి వాటిలో అర కిలో ఆవు నెయ్యిని కలిపి ఐదు రోజులపాటు కలియదిప్పాలి. అనంతరం ఐదు లీటర్ల ఆవు మూత్రం, బాగా మగ్గిన డజను అరటి పండ్లు, మూడు లీటర్లు కల్లు, మూడు లీటర్ల టెంకాయ నీళ్లు, రెండు లీటర్ల పెరుగు, రెండు లీటర్ల ఆవుపాలు, ఒక కిలో బెల్లం, ఒక కిలో బూడిద గుమ్మడికాయ గుజ్జు కలపాలి. 15 రోజులకు పంచగవ్య తయారవుతుంది. ఇది ఆరు నెలల వరకు నిలువ ఉంటుంది. ఏ పంటలకైనా పూత, పిందె బాగా రావడానికి, ఎదగడానికి దోహదపడుతుందని ఆయన వివరించారు. 100 లీటర్ల నీటిలో మూడు లీటర్లు కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి శివయ్య, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ప్రవీణ, సభ్యులు ఉజ్వల రైతులు పాల్గొన్నారు.

అధ్వానం.. రాజకోట రోడ్డు

ప్రజాశక్తి - చాపాడు



దెబ్బతిన్న తారు రోడ్డు

మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి నుండి మండల పరిధిలోని రాజకోట గ్రామానికి వేసిన తారు రోడ్డు కొంత కాలానికే దెబ్బతిని, అధ్వానంగా తయారైంది. ఏటూరు కాలువ వెంబడి ఎన్నో ఏళ్లుగా గ్రావెల్ రోడ్డుపై ప్రయాణం సాగిస్తున్న ప్రజల అభ్యర్థన మేరకు గత ప్రభుత్వ హయాంలో రోడ్డును ఉపాధి హామీ అనుసంధానంతో తారు రోడ్డు నిర్మించారు. అయితే రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఏమాత్రం పాటించకపోవడంతో రెండవ ఏడాది తిరగకుండానే రోడ్డు పూర్తిగా దెబ్బతింది. తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గ్రావెల్ బయట పడుతోంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో రోడ్డు నిర్మాణ పనులను సరిగ్గా పర్యవేక్షణ చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రూ.30 లక్షలకుపైగా ఖర్చు చేసి నిర్మించిన రోడ్డు ఏడాది కూడా నిలువలేకపోయింది. సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని రోడ్డుకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మార్గాన రాజకోటతోపాటు విజయనగరం, ఓబుల్‌రెడ్డి పేట, గాంధీనగరం గ్రామాల ప్రజలు మైదుకూరు, చాపాడు, ప్రొద్దుటూరుకు రావాల్సి ఉంటుంది. ఈ మార్గాన ప్రయాణానికి ఎలాంటి వాహనాలు అందుబాటులో ఉండవు. ప్రజలు స్వచ్ఛందంగా ఆటోలను, ద్విచక్రవాహనాలను ఆశ్రయించాల్సిందే. ఇప్పటికైనా ఈ ప్రాంత గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



నీలం సంజీవరెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం 'నీలం'

ప్రజాశక్తి - వేంపల్లె

నీతికి, నిజాయితీకి, నిర్భీతికి, నిరాండబరతకు నిలువెత్తు నిదర్శనం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి అని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తులసిరెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు పాటించిన నాయకుడు నీలం అన్నారు. స్వయంకృషి, స్వీయ ప్రతిభతో రైతు రాజు కాగలడని నిరూపించారని చెప్పారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంజీవరెడ్డి మానస పుత్రికలని పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఏకైక రాష్ట్రపతి నీలం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, సుబ్బరాయుడు, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, వెంకటేష్, నాగార్జున, శివ, జానకీరామ్, ఓబయ్య, జయరామిరెడ్డి, రవి పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి - దువ్వూరు



తాగునీరు పంపిణీ చేస్తున్న సిఐ నరేంద్రరెడ్డి

స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశామని మైదుకూరు సిఐ నరేంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్నాయని.ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన డిఎస్‌పి వినోద్‌కుమార్

ప్రజాశక్తి పులివెందుల రూరల్ : ప్రజల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, కూల్ మినరల్ వాటర్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్‌పి వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్‌పి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ హాజీవలి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్‌పి ప్రారంభించారు. మరికొంత మంది చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. అలాగే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు వేసవిలో ఎస్‌పి ఆదేశాల మేరకు మజ్జిగ కూడా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, శ్రీధర్, సుబ్రహ్మణ్యం, అశోక్, లక్ష్మిరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సికి చేరిన పాఠ్యపుస్తకాలు

ప్రజాశక్తి - చాపాడు



పుస్తకాలను ఎంఆర్‌సిలోకి చేర్చుతున్న కూలీలు

2023-24 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదివే ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు ఎంఆర్‌సికి చేరుకున్నాయని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 15,550 పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం రోజున విద్యార్థులకు వీటిని అందజేస్తామన్నారు. విద్యా కానుకకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు ఒక్కొక్కటిగా మండలానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ఆయన కోరారు.

మనుగడకు చెట్లే జీవనాధారం

ముద్దనూరు : సృష్టిలోని ప్రతి జీవి మనుగడకు చెట్లు జీవనాధారమని ముద్దనూరు డిప్యూటీ ఎఫ్ఆర్ఒ చంద్రశేఖర్‌రావు అన్నారు. మండలంలోని కొసినేపల్లెలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. చెట్లు కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయన్నారు. ప్లాస్టిక్ నిషేధం, క్లాత్ సంచుల వాడకం, నీరు, విద్యుత్, వ్యర్థ పదార్థాలపై అవగాహన కల్పించారు. రత్న రాజు, నారాయణస్వామి, సుబ్బారాయుడు, పద్మనాభయ్య పాల్గొన్నారు.

అవినాష్ పట్ల సిబిఐ తీరు ఆక్షేపణీయం : రాచమల్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పట్ల సిబిఐ తీరు ఆక్షేపణీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ వైపు తన తల్లి ఆరోగ్యం బాగోలేదు.. అదే సమయంలో సిబిఐ ఎదుట హాజరుకావాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఎంపీ తన న్యాయవాదులతో సమాచారం అందించారన్నారు. దీన్ని నమ్మలేని సిబిఐ అధికారులు వెంబడించడం సరికాదన్నారు.

పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదు

చాపాడు : హైదరాబాదులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కాన్వాయ్‌ను చిత్రీకరిస్తున్న ఎబిఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బంది వాహనంపై రౌడీలు దాడి చేయడం అమానుషమని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ మండిపడ్డారు. పత్రికా స్వేచ్ఛకు అడ్డుపడితే పతనం తప్పదన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి జైలుపాలేనని చెప్పారు. ఆ మేరకు శుక్రవారం ఆయన పెద్దశెట్టిపల్లెలోని తన ఇంట్లో మాట్లాడుతూ తప్పు చేయనప్పుడు సిబిఐ విచారణకు ఎందుకు రావడంలేదో అవినాష్ స్పష్టం చేయాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఒఎస్‌డి

పులివెందుల రూరల్ : పులివెందుల నియోజకవర్గంలో జగనన్న కాలనీలల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభ భవనంలో శుక్రవారం అన్ని మండలాల హౌసింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒఎస్‌డి మాట్లాడుతూ ఇళ్ల నిర్మానాల్లో నాణ్యత పరిమాణాలు కచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. ఆ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పనుల్లో నాణ్యత లోపిస్తే ఉపేక్షించవద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అలా మాట్లాడడం సబబు కాదు

పులివెందుల రూరల్ : చంద్రబాబు అహంకారపూరిత మాటలు మానుకోవాలని వైసిపి ఎస్‌సి, ఎస్‌టి నాయకులు డానియల్, మోట రాజా, కృష్ణమూర్తి, సూరి, నాగరాజు, మాజీ కౌన్సిలర్ చలపతి తెలిపారు. వైఎస్ మనోహర్‌రెడ్డి నివాస ఆవరణలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిఎం జగన్‌నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళులేని పేదలకు దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున పట్టాలు ఇవ్వడంతోపాటు, ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై.. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను చంద్రబాబు కించపరిచేలా మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, శశికళ, కగేశ్వర్, టెంకాయల రాముబాబు పాల్గొన్నారు.